## కోటి వృక్షార్చనకు తగిన

# ఏర్పాట్లు చేయాలి

- గ్రామపంచాయతీలో నాటించాల్సిన మొక్కలు సిద్ధం చేసుకోవాలి
- నాటిన ప్రతి మొక్కా సంరక్షించబడాలి
- జడ్పీ సీఈవో, చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారిని మెరుగు విద్యాలత
- చుంచుపల్లి మండలంలోని పలు పంచాయతీల్లో విస్తృత పర్యటన
- పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేసిన జడ్పీ సీఈవో

3

keratam.in

కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

www.digital.keratam.in

శనివారం, 26 ఆగష్టు 2023







# నడక నరకప్రాయం..

- అధ్వానంగా పాల్వంచ మున్సిపాలిటీలోని నెహ్రూ నగర్ రోడ్లు
- నడవడానికి కూడా వీలు లేకుండా దారుణంగా ఉన్న పరిస్థితి
- రోడ్ల నిర్మాణానికి నిధులున్నా.. పట్టించుకోని అధికారులు
- నడవడానికి వీలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు
- మా ఓట్లు కావాలి కానీ మా బాధలు పట్టించుకోరా అంటూ స్థానికుల ఆగ్రహం..

**శామ్, ఆగష్టు25(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణ పాల్వంచ మున్సిపాలిటీ నెహ్రూ నగర్ నందు రోడ్లు చాలా దయనీయంగా ఉన్నాయి. అసలే వర్షాకాలం.. కావడం.. ఆపై రోడ్ల పరిస్థితి అద్వానంగా ఉండడంతో ఈ రోడ్లపై నడవాలంటే నరకప్రాయంగా ఉందని స్థానిక వాసులు వాపోతున్నారు. వర్షం పడిందంటే చాలు మోకాలు వరకు నీటితో నిండే పరిస్థితి నెలకొంది. అదేవిధంగా నడవలేని పరిస్థితి ఉంది. మొత్తం బురదతో నిండి ఉండడంతో ఈ ప్రాంతానికి చెందిన చిన్నారులు స్కూల్‌కి వెళ్లాలన్నా.. మహిళలు, వృద్ధులు నడవాలన్నా.. ఉద్యోగాల రిత్యా వెళ్లే వారు.. ఇతర పనుల నిమిత్తం వెళ్లేవారు.. అనేక ఇబ్బందులు పడుతున్నారు.

అదే విధంగా కరెంట్ వైర్లు క్రింద పడి వేలాడే పరిస్థితి స్థానికులు క్రింద పడ్డ వైర్లను కర్రలతో నిలబెట్టే పరిస్థితి,అసలు ప్రజలు ఏమైనా అడవి లో బ్రతుకుతున్నారా,ఇట్టి విషయాల నిమిత్తం పలు మార్లు స్థానికులు అధికారులకు రాత పూర్వకంగా రాసి ఇచ్చిన ఫలితం లేకపోయింది,అధికారుల లోపమా లేక ప్రజా ప్రజా ప్రతినిధుల లోపమా,స్థానిక ఎమ్మెల్యే కి కనపడటం లేదా ఓట్ల కోసం మాత్రమే వస్తారు మరల వీరికి రోడ్లు ఉన్నాయా ఏమి సమస్యలు ఉన్నాయి అనే అడిగే నాథుడే లేడు అని ప్రజలు వారి గోడు వెళ్లబోసుకున్నారు. ఇదే విధంగా అధికారులు వ్యవహరిస్తే కరెంట్ వైర్లు, రోడ్ల కోసం పట్టించుకోకపోతే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని, గతంలో భారీ వర్షానికి చిన్న పిల్లలు నీటిలో కొట్టుకొని పోయి చనిపోయారని అది జరిగింది కూడా ఇదే మార్గం తెలిపారు. రోడ్ల కోసం ఫౌండ్స్ రిలీజ్ అయిన అధికారులు నిర్లక్ష్యంమా లేక కమిషన్ కోసం అపారా? మురుగు నీరు నిండి మొత్తం బురదతో దోమలు, ఈగలు, పందులు చేరి మలేరియా, కలరా, ఇతర వ్యాధులకు దారి తీస్తాయి, కావున ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు తక్షణం మాకు రోడ్లు వేయాలని, క్రింద వేలాడుతున్న వైర్లను ఫోల్స్ వేసి సరి చేయాలని వారి బాధ తెలియజేస్తున్నారు.



4

## కష్టాలు తీర్చిన

# కాంతన్న..

- ఖమ్మంతోగు పక్కన ఉన్న చెక్ డ్యామ్ కాలువ వద్ద పెద్ద ఎత్తున ఇసుక మేటలు
- శాంతినగర్ ఊర చెరువుకు నీళ్లు రాక రైతులు ఇబ్బందులు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు చొరవతో సమస్య పరిష్కారం..
- జేసిబి సాయంతో ఇసుల మేటలు తొలగించిన సింగరేణి యాజమాన్యం
- సుమారు 15 ఇంజన్ల నీళ్లు శాంతినగర్ చెరువులోకి రాక...
- సమస్య పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కర్నే మురళి కృషి

## పింఛన్ల పంపిణీలో దేశంలోనే అగ్రగామి

# తెలంగాణ

- దివ్యాంగులకు నెలకు రూ.4016 అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు
- 3287 మంది దివ్యాంగులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

5

## మొహమ్మద్ నగర్ గ్రామంలో

# మెగా వైద్య శిబిరం

- వైరల్ జ్వరాలుగా నిర్ధారించిన వైద్య నిపుణులు
- జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ విజ్ఞప్తి మేరకు ఏర్పాటు
- మెగా వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ శిరీష
- బాధితులను వైద్య పరీక్షలు చేసిన జిల్లా సర్వే లైన్స్ అధికారి డాక్టర్ పర్శ నాయక్
- మెగా వైద్య శిబిరం ఏర్పాటు పట్ల సయ్యద్ రసూల్‌కు అభినందనల వెల్లువ..



**శామ్, ఆగష్టు25(కెరటం ప్రతినిధి)**

చంద్రుగొండ మండలం తిప్పనపల్లి పంచాయతీ పరిధిలోని మొహమ్మద్ నగర్ గ్రామంలో తీవ్ర జ్వరాలతో బాధపడుతున్న సంగతిని జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ శిరీషకు గురువారం వినతి పత్రం అందించి తెలియపరచారు. వెంటనే స్పందించిన జిల్లా వైద్య శాఖ అధికారి శుక్రవారం గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. జిల్లా సర్వే లైన్స్ అధికారి డాక్టర్ పర్శ నాయక్ నేతృత్వంలో గ్రామంలో రక్త పరీక్షలు నిర్వహించి వైరల్ జ్వరాల తీవ్రతతోనే అని నిర్ధారించారు. గ్రామంలో జ్వరాలు తగ్గేవరకు మెగా వైద్య శిబిరం కొనసాగుతుందని, ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ శిరీష గ్రామాన్ని సందర్శించి జ్వర బాధితులను పరామర్శించారు. అదేవిధంగా గ్రామంలో అపరిశుభ్రత నెలకొని ఉందని ఇళ్లలో వాడే నీళ్ల వరల ట్యాంకులను ఎప్పటికప్పుడు బ్లీచింగ్ ద్వారా పరిశుభ్రపరుచుకోవాలని కాచి వడబోసి నీటిని తాగాలని సూచించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం పారిశుద్ధంపై అవగాహన కలిగించాలని అదేవిధంగా ఎప్పటికప్పుడు వీధుల్లో నీటితోట్లల్లో బ్లీచింగ్ వేయాలని సూచించారు వైరల్ జ్వరాలు త్వరలోనే తగ్గుముఖం పడతాయని ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. మెగా వైద్య శిబిరానికి సహకరించిన ఎంపిటిసి లంక విజయలక్ష్మి, వైద్య అధికారుల దృష్టికి తీసుకువచ్చిన జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్‌ను అభినందించారు. ఈ వైద్య శిబిరంలో పంచాయతీ సెక్రెటరీ శివన్నారాయణ, డాక్టర్ ఇమ్మానుయేలు, డాక్టర్ వెంకటప్రసాద్, స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజ, డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది హెచ్ఎస్ ఇమామ్, ఫార్మసిస్టు లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్, స్టాఫ్ నర్సులు అనిత, ఆశా వర్కర్లు, వార్డు మెంబర్లు షేక్ బాదుషా, కరీం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జనరిక్ మందులపై జాతీయ మెడికల్ కమిషన్

# నిర్ణయం హర్షనీయం


**పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్**

**శామ్, ఆగష్టు25(కెరటం ప్రతినిధి)**

డాక్టర్లందరూ కచ్చితంగా జనరిక్ మందులునే రోగులకు రాయాలని, బ్రాండెడ్ డ్రగ్స్ జోలికి వెళ్ళొద్దని నేషనల్ మెడికల్ కమిషన్ స్పష్టం చేసిందని దేశవ్యాప్తంగా ఉన్న పేద ప్రజలకు జనరిక్ మందుల వల్ల లబ్ధి చేకూరుతుందని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ హర్షం వ్యక్తం చేసినారు. జనరిక్ మందులు వ్రాయక పోతె డాక్టర్ లైసెన్స్ రద్దు చేస్తామని డాక్టర్ రోగికి జనరిక్ మంందులనే వ్రాయాలని లేకపోతె అతని లైసెన్స్ రద్దు అవవుతందని ఈ మేరకు నేషనల్ మెడికల్ కమిషన్ రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్స్ పేరుతో జారీ చేసిన కొత్త నిబంధనలో పేర్కొన్నారని అని అన్నారు. కాగా, 2002లో భారత వైద్య మండలి జారీ చేసిన నిబంధనల ప్రకారం దేశంలోని ప్రతి వైద్యుడు జనరిక్ మందులనే ప్రిస్క్రైబ్ చేయాలనే సూచనలు ఉన్నప్పటికీ డాక్టర్లు పేద ప్రజలకు జనరిక్ మందుల పై అవగాహన కల్పించకపోవడంతో జాతీయ వైద్య కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందని అన్నారు ఎన్ఎంసీఆర్ఎంపీ నియమావళి–2023 అమల్లోకి తెచ్చినట్లు జాతీయ వైద్య కమిషన్ వెల్లడించింది. ఇందులో నిబంధనలను పాటించని వైద్యులపై చర్యలను ఉంటాయని అన్నారు. "ప్రతి రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్ తమ వద్దకు వచ్చే రోగులకు జనరిక్ పేర్లతో ఔషధాలను రాయాలి. అనవసర మందులు, అహేతుకమైన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ట్యాబ్లెట్లను సూచించకూడదు నిబంధనల ఉల్లంఘ నలకు పాల్పడితే ఆ వైద్యుడి లైసెన్సును కొంతకాలం పాటు నిలిపివేయనున్నట్లు నిబంధనల్లో వెల్లడించారు అని అన్నారు. ఇక, వైద్యులు రాసే



మందుల చీటీలో ఔషధాల పేర్లను క్యాపిటల్ అక్షరాల్లో రాయాలని జాతీయ వైద్య కమిషన్ ఆ నిబంధనల్లో పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి వ్యక్తీ తన సంపాదనలో అధికభాగం హెల్త్‌కేర్ కోసమే వెచ్చించాల్సి వస్తుంది. అయితే, బ్రాండెడ్ ఔషధాలతో పోలిస్తే జనరిక్ మందుల ధరలు 30 నుంచి 80శాతం తక్కువగానే ఉన్నాయి. వైద్యులు జనరిక్ మందులనే ప్రిస్క్రైబ్ చేయడం వల్ల వైద్య ఖర్చులు తగ్గడంతో పాటు అందరికీ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించిన ట్లవుతుంది" అని ఎన్ఎంసీ తమ నిబంధనల్లో పేర్కొంది అని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రతి మండలానికి పది జనరిక్ మందుల షాపులను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు బ్రాండెడ్ మందులుకు జనరిక్ మందులకు ప్రజలకు అవగాహన కల్పించాలని అని కోరినారు



# కష్టానికి పట్టం..

**కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేముల**

**నియామక పత్రం అందజేసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు**

**శామ్, ఆగష్టు25(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేముల ప్రతాప్ బాధ్యతలు వహించారు. కొత్తగూడెం పట్టణంలో ఉన్న కాంగ్రెస్ డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అంగోతు నమోదు నాయక్ చేతులు మీదుగా అధికారిక పత్రాన్ని అందుకున్నారు. అశ్వరావుపేట మండల సేవాదళ్ అధ్యక్షునిగా ఎండి రహమద్‌కు బాధ్యతలు అప్పగించారు. అనంతరం కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేముల ప్రతాప్ మాట్లాడుతూ కష్ట కాలంలో పార్టీకి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన ఒక్కరిని పార్టీ గుర్తుంచుకొని పార్టీ పదవులు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీలో పనిచేసినటువంటి ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తుపెట్టుకుని వారికి అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో పక్క రాష్ట్రమైన కర్ణాటక మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన భావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఈ బాధ్యతలు అందుకున్న వేముల ప్రతాప్ ఎండి రహమద్‌లు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి, కాంగ్రెస్ పార్టీని గెలుపించుకోవడానికి శక్తి వంఛన లేకుండా కృషి చేస్తామని తెలి పారు. కాంగ్రెస్ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ సిద్దాంతాలను వివరిస్తామన్నారు.



## నేత్రదానంపై ఎల్.వి ప్రసాద్ విస్తృత అవగాహన

**హైదరాబాద్, ఆగష్టు25(కెరటం ప్రతినిధి)**

భారతదేశంలోని 10 మిలియన్ అంధులలో 2 మిలియన్ భారతీయులు కార్నియల్ అంధత్వం బారిన పడుతున్నారు. అందులో 60% 12 ఏళ్ల వయస్సులోపువారు. ఇది కార్నియా సంబంధిత వ్యాధి, గాయం లేదా ఇన్ఫెక్షన్ కారణంగా రావచ్చు. ఇందులో కంటి కార్నియా అపారదర్శకమవుతుంది. అపారదర్శక కార్నియా ఉన్న వ్యక్తి చూడలేరు. ఈ స్థితిని కార్నియల్ అంధత్వం అంటారు. కార్నియల్ అంధత్వానికి కార్నియా మార్పిడి మాత్రమే తెలిసిన చికిత్స, దీనికి గణనీయమైన సంఖ్యలో నేత్రదానం అవసరం. కానీ, నేత్రదాన సంబంధిత అపోహలు మరియు భయాలతోపాటు అవగాహన లేకపోవడంవలన ఈ సంఖ్య చాలా తక్కువగా ఉంటున్నది. భారతదేశంలో ప్రస్తుత కార్నియా సేకరణ కేవలం నాలుగులో ఒకవంతు రోగుల అవసరాలను మాత్రమే తీర్చగలదు. 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవ ప్రారంభంలో హైదరాబాద్ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి మెడికల్ డైరెక్టర్ డా సునీత చౌరాసియా ఈ అంతరాన్ని నొక్కి చెప్పారు. "నేత్రదానానికి ప్రతిజ్ఞ చేయాలని మరియు ఈ అంతరాన్ని తగ్గించడంలో సహాయపడాలని మేము ప్రజలను కోరుతున్నాము" అని ఆమె అన్నారు.

ఎల్విపిఇఐ నేత్రదాన హెల్ప్‌లైన్: హైదరాబాద్: 91 9849545822, భుబనేశ్వర్: 91 9337704637, విశాఖపట్నం: 91 9440821919బీ విజయవాడ: 91 9642351513

# కోటి వృక్షార్చనకు తగిన ఏర్పాట్లు చేయాలి

- గ్రామపంచాయతీలో నాటించాల్సిన మొక్కలు సిద్ధం చేసుకోవాలి
- నాటిన ప్రతి మొక్కా సంరక్షించబడాలి
- జడ్పీ సీఈవో, చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారిని మెరుగు విద్యాలత
- చుంచుపల్లి మండలంలోని పలు పంచాయతీల్లో విస్తృత పర్యటన
- పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేసిన జెడ్పీ సీఈవో

శామ్, ఆగష్టు25(కెరటం ప్రతినిధి)





నేడు నిర్వహించే కోటి వృక్షార్చన కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయాలని, చుంచుపల్లి మండలంలోని గ్రామపంచాయతీలో నాటించాల్సిన మొక్కలు సిద్ధం చేసుకోవాలని, నాటిన ప్రతి మొక్కా సంరక్షించబడాలని జడ్పీ సీఈవో, చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారిని మెరుగు విద్యాలత అన్నారు. నేడు అనగా డ్రైడే ఫ్రైడేలో భాగంగా శుక్రవారం నాడు జడ్పీ సీఈవో, చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారిని మెరుగు విద్యాలత చుంచుపల్లి మండలంలోని నందా తండా, చుంచుపల్లి తండా, విద్యానగర్ కాలనీ, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, ధన్బాద్ గ్రామపంచాయతీలను పర్యటించారు. వీరు గ్రామపంచాయతీలో గల క్రీడా ప్రాంగణాలని సందర్శించి అక్కడ మొక్కలు నాటు విధానాన్ని పరిశీలించి గ్రామపంచాయతీలో గల నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్లను పరిశీలించి ప్రతి మొక్క రక్షింపబడాలి అని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు జారీ చేసినారు. అదేవిధంగా 26.8.23న జరుగు కోటి వృక్షార్చన కార్యక్రమము ఉన్నందున అట్టి కార్యక్రమానికి గ్రామపంచాయతీలో నాటించవలసిన మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని సూచనలు జారీ చేసినారు. అదేవిధంగా నూతనంగా శాంక్షన్ అయినటువంటి గ్రామపంచాయతీలు బిల్డింగ్‌ల స్థితిగతులను పరిశీలించి త్వరితగతిలో పనులు పూర్తి చేయాలని తగు సూచనలు జారీ చేసినారు. అదేవిధంగా గృహలక్ష్మి ఆన్లైన్ ప్రాసెస్‌ను మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు స్వయంగా విచ్చేసి ఆన్లైన్ జరుగు విధానాన్ని వెరిఫికేషన్ చేసినారు. అదేవిధంగా దరఖాస్తు చేసుకున్న ఎలిజిబుల్ క్యాండిడేట్స్ దరఖాస్తులను త్వరగా ఆన్లైన్ చేయాలని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో వీరి వెంట మందా మంగమ్మ ఎంపీడీవో, గుంటి సత్యనారాయణ ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు బొంతు బాబురావు, జర్పుల రవి, కే.సత్యనారాయణ, ఉపేందర్, ఎస్ కే భాష, పంచాయతీ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.






### చంద్రయాన్-3 తర్వాత క్రికెట్

## వరల్డ్ కప్ పోరులో భారత్ దూకుడు

హైదరాబాద్, ఆగష్టు25(కెరటం ప్రతినిధి)

యావత్ భారతావని చంద్రయాన్-3 విజయాన్ని ఆస్వాదిస్తున్న వేళ చంద్రునిపై భారత మువ్వన్నెల పతాకం గర్వంగా రెపరెపలాడిన వేళ ప్రపంచ వ్యాప్తంగా చంద్రయాన్ 3 సాఫ్ట్ ల్యాండ్ నిన్నటి రోజున అందరూ ఉత్కంఠతో ఆ అద్భుతాన్ని వీక్షిస్తున్న వేళ భారతీయ ప్రతిభకు ప్రపంచం మొత్తం జేజేలు పలుకుతున్న వేళ, భారతీయ అంధ క్రీడాకారులు బ్రిటన్లోని బర్మింగ్హామ్‌లో ప్రపంచ అంధ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడాకారుల పోటీలలో తమ సత్తా చాటుతున్నారు. గత వారం రోజులుగా జరుగుతున్న ఈ పోటీలలో భారత క్రీడాకా రులు క్రికెట్, జూడో, అథ్లెటిక్స్ విభాగంలో పాల్గొంటున్నారు. పురుషుల క్రికెట్‌లో భారత్, ఇంగ్లాండ్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా జట్లు, మహిళల క్రికెట్ విభాగంలో భారత్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా దేశాలు తలపడనున్నాయి. భారత్ నాలుగు మ్యాచ్ లలో తలపడి ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, బంగ్లాదేశ్ జట్లపై విజయం సాధించి పతకాల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతూ సెమీ ఫైనల్ దిశగా దూసుకెళ్తోంది, పాకిస్తాన్ ఇప్పటికే ఫైనల్లో తమ యొక్క స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఈనెల 26న ఎడ్జిబాస్టన్ నందు స్థానిక కాలమానం ప్రకారం 3:30 గంటలకు జరిగే ఫైనల్ మ్యాచ్లో తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్తో తలపడేం దుకు ఉవ్విళ్లూరుతోంది. మహిళల విభాగంలో భారతీయ మహిళలు మూడు మ్యాచ్లు ఆడి మూడింటిలోనే విజయం సాధించి ఫైనల్లో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంది, ఈ నెల 26న స్థానిక కాలమానం ప్రకారం ఎడ్జిబాస్టన్‌లో జరిగే ఫైనల్ పోటీకి సిద్ధమైంది.

**క్రీడాకారులకు అరకొర ఏర్పాట్లు**

యూ.కెలో ఉన్న మన ప్రవాస ఆంధ్రులు ముఖ్యంగా సోలిహల్ యునైటెడ్ క్రికెట్ క్లబ్ సభ్యులు కలిసి ఈ క్రికెట్ జట్టు సభ్యులందరికీ కావాల్సిన భోజనా-వసతి సదుపాయాలని సమకూరుస్తూ చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. ప్రఖ్యాతి గాంచిన రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ప్రణవ గ్రూప్ వారు కూడా వీరికి ఆర్థిక సహాయాన్ని యూకేలో అందిస్తున్నారు. జట్టు యాజమాన్యం, ప్రభుత్వం మరింత బాధ్యతగా ఏర్పాట్లు చేసినట్లయితే ఇంకా ఎన్నో విజయాలు సాధిస్తారు అనటంలో ఎటువంటి సందేహం లేదు. గతంలో 2012 నుండి భారతీయ పురుషుల టీం 3 టి20 , 2 ఓడిఐ ప్రపంచ కప్‌లు, 1 ఆసియ కప్‌లలో విజయం సాధించి తమ సత్తా చాటాయి. ఎన్ని విజయాలు సాధించినా జట్టునకు, క్రీడాకారులకు తగినంత గుర్తింపు, ప్రోత్సాహం లభించకపోవడం గమనార్హం. చింతించ వలసిన విషయం.




## ఘనంగా జూమ్ అనుభవ దినోత్సవం

హైదరాబాద్, ఆగష్టు25(కెరటం ప్రతినిధి)

జూమ్ ఆధ్వర్యంలో జూమ్ అనుభవ దినోత్సవాన్ని హైదరాబాదులోని లీ మెరిడియన్ హెూటల్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. అధునాతన సాంకేతిక విధానాలు జూమ్ నిర్వహణలో రావడంతో సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులు, వినియోగదారుల పని సామర్థ్యాన్ని పెంచుకునేందుకు జూమ్ నిర్వహణ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుంది. జూమ్ నిర్వహణలో టీమ్ చాట్, మీటింగ్స్, కాంటాక్ట్, స్మార్ట్ రికార్డింగ్ వంటి ప్రక్రియల ద్వారా ప్రజలకు చేరువయ్యే అవకాశం ఉంది. జూమ్ షెడ్యులర్ నుంచి జూమ్ ఫోన్ వరకు జూమ్ వర్చువల్ ఏజెంట్ నుంచి జూమ్ కాంటాక్ట్ సెంటర్ వరకు కంపెనీ ఆధునిక సామర్థ్యాలను దాని డైనమిక్, తెలివైన నిర్ణయాలను వెల్లడించడానికి జూమ్ నిర్వహణ తోడ్పడనుంది. దీంతో కంపెనీలు తమ ఉత్పాదకతను పెంచుకోగలవు. ఇటీవల వచ్చిన వర్క్ వివో జూమ్ సంస్థలో పని చేసే ఉద్యోగులకు సరికొత్త విధానాలను తీసుకొచ్చింది. దీనివల్ల ఉద్యోగులు సరికొత్త అనుభూతిని పొందుతారు. వినియోగదారులతో సంబంధాలను మెరుగుపరచడంలో ఇవి తోడ్పడతాయి.

# కష్టాలు తీర్చిన కాంతన్న..

- ఖమ్మంతోగు పక్కన ఉన్న చెక్ డ్యామ్ కాలువ వద్ద పెద్ద ఎత్తున ఇసుక మేటలు
- శాంతినగర్ ఊర చెరువుకు నీళ్లు రాక రైతులు ఇబ్బందులు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు చొరవతో సమస్య పరిష్కారం..
- జేసిబి సాయంతో ఇసుల మేటలు తొలగించిన సింగరేణి యాజమాన్యం
- సుమారు 15 ఇంజన్ల నీళ్లు శాంతినగర్ చెరువులోకి రాక...
- సమస్య పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కర్నే మురళి కృషి



శామ్, ఆగష్టు25(కెరటం ప్రతినిధి)

**ఇసుక మేటలు వేసి ఎండిపోతున్న రైతన్నల పంట పొలాలకు జీవం పోశారు పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు. దీంతో మా కష్టాలు తీర్చిన కాంతన్నకు వేలాది అభినందనలు అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు రైతన్నలు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, పగిడేరు గ్రామపంచాయతీ శాంతినగర్ గ్రామ ఊర చెరువు ద్వారా పంట పొలాలకు వచ్చేటువంటి ఖమ్మంతోగు పక్కన ఉన్నటువంటి చెక్ డ్యామ్ కాలువ వద్ద పెద్ద ఎత్తున ఇసుక మేటలు వేసింది. దీంతో శాంతినగర్ ఊర చెరువుకు నీళ్లు రాకపోవడంతో ఈ చెరువు ఆయకట్టు కింద సాగు చేసిన రైతులకు ఇబ్బందులు ఎదురాయ్యాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చొరవతో సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఆ డ్యామ్ వద్దనున్న పెద్ద ఇసుక మేటలను జెసిబి యంత్రం ద్వారా తొలగించినందున సుమారు 15 ఇంజన్ల నీళ్లు శాంతినగర్ చెరువులోకి రావడం జరుగుతుంది. దీని వలన పంటపొలాలు ఉపయోగకరంగా రైతులకు మేలు చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావుకి, సింగరేణి యాజమాన్యం వారికి గ్రామస్తుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కర్నే మురళి సూచనల మేరకు బీఆర్ఎస్ మండల నాయకులు వేర్పుల సురేష్ ఆద్వర్యంలో చెక్ డ్యామ్ కాలువ పూడిక పునరుద్ధరణ పనులు జరిగాయి. ఈ కార్యక్రమంలో శాంతినగర్ గ్రామస్తులు ఉప సర్పంచ్ దామల దయాకర్, సొసైటీ డైరెక్టర్ పప్పుల ప్రసాద్, బీఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు బేతమల్ల సుందర్, ఎస్కే ఖాదర్, వేల్పుల శ్రీను, ఉబ్బని తిరుపతయ్య, ఎలమద్రి యాకయ్య, వి వెంకన్న, వి నరేష్, జి శ్రీను, ఏ వీరయ్య, ఏ రామస్వామి, కె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.







# 27న మున్నూరు కాపు రాష్ట్ర ప్లీనరీ

- హైదరాబాదులో జరిగే ప్లీనరీని జయప్రదం చేయండి
- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళి



శామ్, ఆగష్టు25(కెరటం ప్రతినిధి)

మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్టకమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27 ఆదివారం నాడు హైదరాబాద్ నక్లెస్ రోడ్ లోని జలవిహార్ నందు జరగనున్న మున్నూరు కాపు రాష్ట్ర ప్లీనరీలో రాష్ట్రంలోని ప్రతి ఒక్క మున్నూరు కాపు పాల్గొని జయప్రదం చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళి కోరారు. శుక్రవారం ఆయన జూలూరుపాడు విలేకరులతో మాట్లాడారు. ఈ ప్లీనరీకి మున్నూరు కాపు సంఘ రాష్ట్ర కమిటీ, కార్యవర్గం, రాష్ట్ర మహిళా విభాగం కార్యవర్గం, రాష్ట్రవ్యాప్త రైతు, యూత్, ఉద్యోగ, వ్యాపార, జర్నలిస్ట్ విభాగాలు, సీనియర్ జర్నలిస్టులు, న్యాయవాదులు, డాక్టర్స్, తదితర అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గాలు, ఆయా జిల్లాల అధ్యక్షులు, కార్యవర్గం, అన్ని అనుబంధ సంఘాల విభాగాలు అధ్యక్షులు, కార్యవర్గాలు, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, కార్యవర్గం, అనుబంధ సంఘాల విభాగాలు కార్యవర్గాలు, రాష్ట్ర మహిళా విభాగం కార్యవర్గం, అన్నిజిల్లాల మహిళా విభాగాలు కార్యవర్గాలు, మండల మహిళా విభాగాలు కార్యవర్గాలు, అన్ని మండలాల అధ్యక్షులు, కార్యవర్గం, అనుబంధ సంఘాల విభాగాలు కార్యవర్గం, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో ఉన్న మున్నూరు కాపు పెద్దలు, వివిధ సంఘాలుగా ఉన్న మున్నూరు కాపు సంఘాల బాధ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్లీనరీలో అపెక్స్ కౌన్సిల్ చైర్మన్, రాష్ట్ర మంత్రివర్యులు గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు, మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుటం పురుషోత్తం పటేల్, మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు, రాష్ట్రవ్యాప్తంగా రాజకీయాలకతీతంగా మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులు, పెద్దలు, అధికార అనధికార ప్రముఖులు హాజరుకానున్నారు. కావున ఈ ప్లీనరీ అతి ముఖ్యమైన సమావేశంగా భావించి ప్రతి ఒక్క మున్నూరు కాపు సంఘ బాధ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల పైబడి ఉండి 24% ఓటింగ్ కలిగి బలమైన సామాజిక వర్గంగా ఉన్న మనం, మన బిడ్డల భవిష్యత్తు కోసం వారు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అభివృద్ధి చెందేందుకు మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది 5వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో విద్యార్థిని ,విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణాల కోసం ఒక ఎకరా భూమి, రెండు కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని సుమారు దశాబ్ద కాలంగా వివిధ రకాలుగా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్న ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బందు పథకంలో కూడా మున్నూరు కాపులకు అన్యాయం జరిగిందని అన్నారు. మన ఈ న్యాయమైన డిమాండ్ సాధన తో పాటు త్వరలో జరగనున్న ఎన్నికలలో మున్నూరు కాపుల ప్రాతినిధ్యం, రాష్ట్రంలో మున్నూరు కాపుల దశ దిశ కార్యక్రమాల రూపకల్పన, తదితర అంశాలపై ఈ ప్లీనరీ నిర్వహించడం జరుగుతుందని మురళి తెలిపారు. కావున ప్రతి ఒక్క మున్నూరు కాపు బిడ్డ హాజరై ప్లీనరీని విజయవంతం చేయాలని కోరారు.





# కొల్లు పద్మ ఇంట

# శ్రావణ శోభ..

## అంగరంగ వైభవంగా వర మహాలక్ష్మి వ్రతం

శామ్, ఆగస్టు25(కెరటం ప్రతినిధి)

శ్రావణమాసం రెండో శుక్రవారం అంగరంగ వైభవంగా వర మహాలక్ష్మి వ్రతం జరుపుకున్న మహిళలు పూజలు నిర్వహించి శ్రీమతి కొల్లు పద్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు ఎంపీటీసీల సంఘం శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి, రాధాకృష్ణ కోలాటం చైర్మన్ మారబోయిన పద్మ మాట్లాడుతూ వరలక్ష్మి వ్రతం చేసుకోవడం వల్ల నిండు నూరేళ్ళు పసుపు కుంకుమలతో పిల్లా పాపలతో పచ్చగా





ఉంటామని తెల్లవారుజామున లేచి తలారా స్నానం చేసి ముంగిల్లలో పసుపు కుంకుమ పూలతో అలంకరించి మామిడి తోరణాలు కట్టి అమ్మవారికి ఇష్టమైన పరమాన్నం పులిహోర గారెలు బూరెలు శెనగలు పండ్లను నైవేద్యంగా సమర్పించి చీర సారె పెట్టి ఇంటికి వచ్చిన ముత్తైదువులను వర మహాలక్ష్మి లా భావించి వారికి పసుపు కుంకుమ లు ఇచ్చి ఇచ్చుకుంటినమ్మ వాయనం అంటూ తాంబూలం ఇచ్చి ఆశీర్వాదం తీసుకుంటారు అని అన్నారు. ఈ పూజలో అనిత ,అశ్విని, జయమ్మ, మీనాక్షి, కుమారి, శైలజ, లావణ్య, మమత, సరళ,శారద తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



## సాంప్రదాయాలను మరువం..

# ఉద్యమంలో వెనుకడుగువేయం

- కలెక్టరేట్ ధర్నా చౌకులో రెండో ఏఎన్ఎంలు సామూహిక వ్రతాలు
- పదో రోజు నిరసన శిభిరంలో వినూత్న నిరసన

శామ్, ఆగస్టు25(కెరటం ప్రతినిధి)

సాంప్రదాయాలను మరువబోము..తమ న్యాయమైన డిమాండ్ పరిస్కారం కోసం ప్రభుత్వం జరుగుతున్న పోరాటంలో వెనుకడుగు వేయబోమంటూ రెండో ఏఎన్ఎంలు శుక్రవారం వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తం చేశారు. క్రమబద్దీకరణ డిమాండుపై రెండో ఏఎన్ఎంలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి పదో రోజుకు చేరుకుంది. శ్రావణ శుక్రవారం కావడంతో కలెక్టరేట్ ధర్నా చౌకులో నిరసన శిభిరాన్ని ఏర్పాటు చేసుకున్న రెండో ఏఎన్ఎంలు శిబిరంలోనే సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. సాంప్రదాయపద్ధతిలో భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాళ్లు మాట్లాడుతూ పది రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీస భాధ్యతను విస్మరించి నిర్లక్షయంగా వ్యవహరిస్తుందని, తమ సహనాన్ని పరీక్షిస్తోందని అన్నారు. తాము కోరుకుంటున్న క్రమబద్దీకరణ డిమాండ్ గొంతెమ్మ కోర్కె కాదని, రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన క్రమబద్దీకరణ హామీని అమలుచేయాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వాలు ఎంత నిరంకుశంగా వ్యవహరించిన దాఖలాలు లేవని అన్నారు. సమ్మె నోటీసుపై చేర్చించి సమ్మెను నివారించాల్సిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకుండా సమ్మెను విచ్చిన్నం చేసే చర్యలకు పూనుకుంటోందని విమర్శించారు. భరాస ప్రభుత్వానికి ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పట్టడం లేదని, కేవలం మరోసారి అధికారంలోకి ఎలా రావాలన్న పనిలో నిమగ్నమయ్యారని ఆరోపించారు. తమ డిమాండుపై స్పందించని పక్షములో ఉద్యమ వృదితిని పెంచుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి అనుబంధ రెండో ఏఎన్ఎం యూనియన్ జిల్లా నాయకులు ఎండి.సజ్జుబేగం, బానోతు ప్రియాంక, కౌసల్య, అరుణ, రాములమ్మ, పార్వతి, పుష్ప, బాల నాగమ్మ, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో దేశంలోనే అగ్రగామి తెలంగాణ

- దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపిన మహాత్ముడు సీఎం కేసీఆర్
- దివ్యాంగులకు నెలకు రూ.4016 అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు
- మణుగూరు మండలంలో 3287 మంది దివ్యాంగులకు పింఛన్ ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

శామ్, ఆగస్టు25(కెరటం ప్రతినిధి)

పింఛన్ల పంపిణీలో దేశంలోనే అగ్రగామి తెలంగాణ అని, దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపిన మహాత్ముడు సీఎం కేసీఆర్ అని, దివ్యాంగులకు నెలకు రూ.4016 అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని కిన్నెర కళ్యాణమండపం నందు



పినపాక నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు పెంచి ఇస్తున్న పింఛన్ ప్రొసీడింగ్ కాఫీల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై మొత్తం 3287 దివ్యాంగులకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది అనంతరం దివ్యాంగులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ఆళ్లపల్లి 160, అశ్వాపురం 721, బూర్గంపాడు 786, గుండాల 215, కరకగూడెం 238, మణుగూరు మండలం 380, మణుగూరు మున్సిపాలిటీ 376, పినపాక 411, మండలాలకు సంబంధించి మొత్తం 3287 లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో అతి తక్కువ సమయంలోనే ఎవరి ఊహించని రీతిలో అన్ని రంగాల చూపు రేఖలు మార్చుకొని అభివృద్ధిలో ముందున్నామని అందుకే సంక్షేమ పథకాలు అంచనంచెలుగా పెంచుకుంటూ ఆర్థికంగా ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుతున్నదని ఆయన అన్నారు, సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంద అన్నారు, దేశంలో ఎక్కడా లేనివిధంగా దివ్యాంగులకు రూ.4016 అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతిపక్షాలు నివ్వెరపోయేలా ఉన్నాయని అన్నారు కలలో కూడా ఊహించని అభివృద్ధిని సీఎం కేసీఆర్ గారు చేసి చూపిస్తున్నారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. నిరుపేదల కోసం ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న దేశంలో తెలంగాణ రాష్ట్ర మాత్రమేనని స్పష్టం చేశారు, దివ్యాంగులకు పెన్షన్ తో పాటు అవసరమైన పరికరాలను సైతం ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో అందిస్తున్నాదన్నారు,

